


కొత్త పెళ్ళికొడుకు రామకృష్ణకు, మామగారు జగన్నాథంగారికీ మధ్య చిన్న సైజు గలాటా ఒకటి జరిగింది.

అప్పటికీ సుమిత్ర తన శాయశక్తులా ఆ వాగ్వాదాన్ని తుదముట్టించడానికి ప్రయత్నించింది. కొంతసేపు ఆమె కళ్ళతోనే రామకృష్ణను వారించింది. భ్రుకుటిని ముడించి/ఈ గొడవంతా తన కిష్టంలేనట్టు కాసేపు భర్తకు పెడముఖంగా నిల్చుంది. ఇంత చేసీ అతడు తన సంజ్ఞను అర్థంచేసుకోకపోయేసరికి వెనుకనుంచీ అతని చొక్కా కాలరును లాగిచూచిందికూడా! ఊహూ, లాభంలేకపోయింది. రామకృష్ణ పంతమే రామకృష్ణది. అతడు పరేంగితాన్ని గ్రహించే స్థితిలో లేడు!

సుమిత్ర మనోరంగంపైన ఓ భయవీచిక విసురుగా పొరాడింది. చిన్న చిన్న విషయాలకంతా ఇంత పట్టింపైతే, ఈయనతో వేగడం ఎలాగబ్బా! పైగా ఇది ఈయనకు సంబంధించినవిషయంకూడా కాకపోయె! అమ్మో, తనిన్ని రోజులుగా పసిగట్టలేకపోయిందిగాని ఈయనగారిలో కలహశీలత్వం కాస్తాఎక్కువమోతాదులోనేవున్నట్టుంది!

సుమిత్ర రామకృష్ణను సౌమ్యుడనే భావించింది. పరిచయం యీనాటిది గాదు. రెండేళ్ళపాటు లెక్చరరు రామకృష్ణ దగ్గర చదువుకున్న విద్యార్థిని సుమిత్ర. చదవడంకన్నా రామకృష్ణను గురించిన ఆలోచనలే ఎక్కువ కావడంవల్ల ఆమె ఇంటరుపరీక్షలో ఫెయిలయింది. ఇక ఇంట్లో కూర్చుని, ప్రవేశికంగా పరీక్షకుకట్టి, మళ్ళీ పాఠ్యగ్రంథాలతో ఘర్షణపడడంకన్నా పెళ్ళి చేసుకోడమే మంచిపనిలా తోచింది సుమిత్రకు! జగన్నాథంగారు పుత్రికాజీవి. వెంటనే ఆయన కుమార్తె యింగితాన్ని కనిపెట్టేశారు. వివాహమూ జరిగిపోయింది.

ఇదంతా పూర్వ గాథ.

“మీరు నా మాటను కాస్తా మన్నించాలి. దీనివల్ల మీకు ఖర్చయ్యేది చాలా తక్కువ. అది మీ సొంత లెక్కలోనిది గాదు. మరి ఇదంటేనా ఓ కుర్రాడి జీవితానికి సంబంధించినవిషయం. మీరు ఒకమాటలో కొట్టి పారేయకూడదు...” అని ప్రాధేయపడ్డాడు రామకృష్ణ.

“ఇదిగో అబ్బాయ్! ఈ తనకుమాలిన ధర్మాలంటే నాకు తగని చిరాకు. ఇదివరకూ ఒకటి రెండుసార్లు నేనిలాంటి కుర్రాళ్ళను ఇంట్లో తిరగనిచ్చి టోపీలో పడ్డాను. నాకింతకన్నా ఎక్కువ చెప్పడం అనవసరం!”

జగన్నాథంగారు పేపరు చూచుకుంటూ వాలుకుర్చీలో నిశ్చలంగా కూర్చున్నారు. రామకృష్ణ సుమిత్రవైపోసారి చూచి మళ్ళీ తల దించుకున్నాడు. ఈ పేచీకి కారణభూతుడైన కుర్రవాడుమాత్రం గోడకు చేరగిలబడి నిల్చున్నవాడు నిల్చున్నట్టుగానే విగ్రహమైపోయి. కనుపాపల్ని మాత్రం ఒకరిపైనుంచి మరొకరిపైకి త్రిప్పు

తున్నాడు.

నాలుగైదు నిమిషాలు యిలా మౌనంగా గడిచిపోయిన తర్వాత జగన్నాథంగారు చేతిలోనున్న పత్రికను టేబిలుపైకి విసిరారు. ఈ వ్యవధిలో ఆయన కొంచెం మెత్తబడ్డారు కూడానేమో, ముఖకవళికల్లో ఏదో ప్రసన్నతా, అనునయభావనలూ గోచరించాయి. ఆయన ఈసారి చాలా సున్నితంగా ప్రారంభించారు —

"ఇక్కడెందరైనా నన్ను అపార్థం చేసుకోవడానికి వీలుందనుకో రామకృష్ణ! నువ్వు కూడా నన్ను లుబ్ధుడనుకోవచ్చు. కాని అలా భావించినట్లయితే నువ్వు తీవ్రంగా పొరబడుతున్నావని మాత్రం హెచ్చరించక తప్పదు. తీరా అమ్మాయి పెళ్ళి తలపెట్టుకున్న తర్వాత బోనసులు కట్టడానికి చందా వేసుకున్నారు. కలిసి మాట్లాడుకుని రెండు వందలా యాభై రూపాయలు వేయడం జరిగింది. అంతకుమునుపు అదేదో నాటక సమాజం వాళ్ళు చీకటింపల్లా తిరుగుతుంటే పాతిక రూపాయల టికెట్లు కొనుక్కునేదాకా వదిలిపెట్టారు కారు. పైగా మన వ్యాపారంలో లాభం వచ్చిన ప్రతి రూపాయకూ ఒక కాని దానధర్మాలకు వినియోగింపబడాలన్నది కచ్చితంగా అమల్లోవున్న నిర్ణయం......"

"అలాగే ఈ అబ్బాయికి కూడా అయిదో పదో యిప్పించివేయకూడదా నాన్నా!" అంటూ సుమిత్ర యిక్కడ తండ్రికి అడ్డు తగిలి మధ్యవర్తిత్వం నెరపింది.

జగన్నాథంగారు ఆశ్చర్యంగా కుమార్తె వైపు చూశారు. ఆమె సమయస్ఫూర్తికి మెచ్చుకుంటున్నట్లు తల వూపుతూ "ఆఁ! అలాగన్నావు, బాగుంది ఆ వూహ నాకూ తట్టిందికాదు, రామకృష్ణకూ తట్టిందికాదు" అని తనతోబాటు, అల్లుణ్ణి కూడా కుమార్తె ఎదుట కించపరచి ఆ తరువాత జేబులోనుంచి యిర్వై పైకి తీశారు.

అంతవరకూ అప్రతిభుడై నిల్చున్న కుర్రాడిలో యిప్పటికి కదలిక ప్రారంభమైనది. అతను చేతులు జోడించి "మన్నించండి సార్! నాకన్న డబ్బుతో అవసరం లేదు. మీదగ్గర వుంచండి..." అంటూ రివ్వున బయటికి వెళ్ళిపోయాడు.

జగన్నాథంగారు తెల్లబోయారు. సుమిత్ర ముఖం ముందటేప్పటిన్న తామర పువ్వులా ముకుళించుకుపోయింది. ఇందుకు వ్యతిరిక్తంగా రామకృష్ణ ముఖంలో వెలుగు తెలతెలగా వ్యాపించింది.

కొద్దిసేపటి తర్వాత చెంపను తడవుకున్నట్టుగా "పైగా అహంకారి! దొరికిన దానితో తృప్తిపడేరకంగాదు వీళ్ళు..." అన్నారు జగన్నాథంగారు.

రామకృష్ణ గంభీరంగా నవ్వాడు.



"ఆ ఊదే దేదో పొయ్యిదగ్గర ఊదితే వంటైనా అవుతుంది"

చిత్రకారుడు: కోకా జగన్మోహన్.

నవ్వుతూ "అలా తృప్తిపడేవాడైతే ఆ కుర్రాడు స్వగ్రామాన్ని విడిచిపెట్టి చదువుకోసం యింతదూరం వచ్చేవాడు కాదేమో!" అన్నాడు

* * *

పై సంఘటన జరిగిన తర్వాత నాలుగైదు రోజులకు రామకృష్ణ భార్యాసమేతంగా డెళీ యాత్రకు బయలుదేరాడు.

బహుశా హనీమూన్‌లాంటి విలాసయాత్ర కాబోలు — అనుకున్నారు జగన్నాథంగారు.

సుమిత్రకు మాత్రం అయోమయంగా వుంది. ఆమె "ఎక్కడికో చెప్పరూ ఇటుండి!" అని ప్రశ్నించింది.

"తర్వాతా గమనించగలవుగా! బయల్దేరు, బయల్దేరు..." అన్నాడు రామకృష్ణ.

కూతురికీ అల్లుడికీ వీడ్కోలివ్వడానికి జగన్నాథంగారు రైల్వేస్టేషనుకు వచ్చారు.

మాటిమాటికీ అల్లుణ్ణి తర్కించి అడగడానికి మనస్కరించడంలేదు జగన్నాథంగారికి. వినా మనసుండక రైలు కదలబోతుండగా "యింతకూ వెళ్ళేదెక్కడికో చెప్పలేదే!" అన్నారు.

"మొదటి మకాం కాళహస్తి!" అన్నాడు రామకృష్ణ.

రైలు కదిలింది.

"కాళహస్తిలో ఎవరున్నారు!" అన్నారు జగన్నాథంగారు.

రామకృష్ణ కిటికీలోనుంచి వెలుపలికి చూస్తూ "తెలిసినవాళ్ళున్నారు" అన్నాడు.

జగన్నాథంగారు లోలోపల మండిపడ్డారు — తెలిసినవాళ్ళట! ఎవరా వాళ్ళు! ఎవరైతేనేం, వాళ్ళు కూడా యితగాడికి తోడబుట్టినవాళ్ళుగానే వుంటారు! అసలు ఆదినుంచీ యితడి వాలకమే అదోరకంగా వుంది. ఇతని వ్యక్తిత్వంలోనుంచి ఆ లెక్చరరు హోదాను మినహా చేస్తే మిగిలేది గుండు సున్నే నేమో అనిపిస్తుంది! ఇలు లేదు, వాకిలి లేదు, నా అన్నవాళ్ళు లేరు. వెనుకటి కెవరో రాజుగారు తెల్లవారగానే ముందుగా కోటలో ప్రవేశించినవాడికి కూతురినిచ్చి పెళ్ళి చేసేయాలన్న నిర్ణయానికి వచ్చారట! అలా కోటలో అడుగుపెట్టినవాడు ఓ వైరాగిముండావాడట! గత్యంతరమేముంది! కిపెంజరయానంబుగా కుత్తుక సౌచ్చింది! లేక లేక ఒక్క కూతురుకదా, ఆమె ముద్దూ ముచ్చటా తీర్చడం తన బాధ్యతగదా అనుకుంటే, ఈమె చూసిచూసి యితగాణ్ణే వరించాలా! ఏమిటో అంతా విధివిధానం...

జగన్నాథంగారు కారు వెనుకసీటులో కూలబడి తలుపు ధభీమని వేసుకున్నారు.

అక్కడ పరిగెత్తుతున్న రైల్లో సుమిత్ర

(58-వ పేజీ చూడండి)

# మాతృసప్తకం

(11-వ పేజీ తరువాయి)

కూడా ఆలోచిస్తోంది.

'ఈయనతో మరీ ముసుగులో గుద్దులాటయి పోతోంది. స్పష్టంగా వ్యవహరించడం చేతకాదల్లేవుంది మనిషికి! పూనా చోటికి వెళ్తున్నాము, అక్కడ పలానా వాళ్ళున్నారని చెబితే ఈయన గౌరవానికి హానివస్తుందేమో! ఐనా యింత బింకమెందుకో! నాన్నగా రేమనుకున్నారో మరి!...'

సుమిత్ర రామకృష్ణవైపు చూచింది. ఆమె ఆలోచనలతో తనకేమీ సంబంధంలేనట్టు అతడు సూట్ కేసుకు ఆనుకుని వారపత్రిక చదువుకుంటున్నాడు.

సుమిత్ర ఆలోచనలీసారి సూట్ కేసుపైకి ప్రవహించాయి.

నిన్నట పొద్దుగాం తొమ్మిదిగంటలకనగా బజారుకు వెళ్ళి ఏవో కొనుక్కొని ఆయన పదకొండుగంటలకు యింటికి తిరిగొచ్చారు. ఎందుకండీ అంటే ప్రయాణానికన్నారు. ఆయనలా బయటికి వెళ్ళగానే తను పెట్టెతెరిచి చూచింది. పెట్టెలో ఏవో కొత్త చీరలున్నాయి! లేలేత అరిటాకు లాంటివి. అన్నీ చేనేతచీరలే. మళ్ళీ వాటికి తగిన రవికెల గుడ్డలుకూడా! చూసిన కొద్దీ యింకా చూడాలని బుద్ధయింది. ఆ చీరలు ఎవరికోసం ఉద్దేశించబడ్డాయో తెలుసుకోవాలనే కుతూహలమైతే తనకెంతో వుంది. కానీ అడిగితే సరైన జవాబు వస్తుందన్న నమ్మకమేమిటి? పోనీలే, ఆయన చెప్పకపోతారా అని తను వూరుకుంది. కానీ ఏదీ, ఆయన మాటల్లో ఆ చీరల ప్రస్తావనే రాదే!...

'ఆయన సైకాలజీ లెక్చరర్ అయిపోతారమ్మ సుమీ! అందుకే గాబోలు కడుపులో

*   *   *

సుమిత్రను వెంటబెట్టుకుని రామకృష్ణ పావగలు రాజనిధి కుండా నడుస్తున్నాడు. వెనువెంట కుర్రాడొకడు ట్రంకూ, పక్కా తీసుకొస్తున్నాడు.

"ఐతే వెళ్ళేంతదూరం యింకా నడవాలి వెళ్ళవలసిందేనటండీ!" అంది సుమిత్ర.

"ఎందుకూ! ఇక్కడే కృష్ణా మెటల్ ఫ్యాక్టరీకి నాలుగో యింట్లోనే సుబ్బరామయ్యగారి నివాసం..." అన్నాడు రామకృష్ణ.

సుమిత్రను మూడంకణాల పెంకుటింటి ఎదుట వసారాలో నిల్చోబెట్టి రామకృష్ణ లోపలికి వెళ్ళాడు. అడుగుల సవ్వడి విని "ఎవరు బాబూ!" అంటూ ఓ ముత్తయిదువ వంటగదిలోనుంచీ ఇవతలికి వచ్చింది.

"బాగున్నావా పెద్దమ్మా" అన్నాడు రామకృష్ణ.

"నువ్వా నాయనా! ఇదేనా రావడం? కూర్చో కూర్చో. పెళ్ళి పత్రిక వచ్చింది. రావాలనుకున్నాం. కాని ప్రయాణం కుదిరింది కాదు..." కట్టలు తెంచుకున్న సంబరంలో గుక్క తిప్పుకోకుండా మాట్లాడుకపోతోంది ఆ ముత్తయిదువ.

"నేనొక్కణ్ణేగాదు పెద్దమ్మా! కోడల్ని కూడా తీసుకొచ్చాను..." అన్నాడు రామకృష్ణ.

"ఏదీ, ఎక్కడ! మంచిపని చేశావురా నాయనా! అమ్మాయిని వసారాలో నిల్చోబెట్టేశావన్నమాట! రామ్మా లోపలికిరా" అంటూ ఆవిడ సుమిత్రను సాదరంగా ఆహ్వానించింది.

రామకృష్ణ కుర్చీలో కూర్చున్నాడు. సుమిత్ర చాపపై కూర్చుంది. చెప్పులు తీసుకుని కుర్రాడు వెళ్ళిపోయాడు.

చుట్టాలొచ్చిన వుత్సాహంలో గృహిణికి ఏం చేయడానికీ పాలుపోవడం లేదు. ఆమె ఒకటి రెండుసార్లు వంటగదిలోకి వెళ్ళింది. మళ్ళీ బయటికివచ్చి ఏదో కావలసి వున్నట్టు పెరట్లోకి వెళ్ళింది. అంతలో తిరిగి వచ్చి వీధి గడపలో నిల్చుని ప్రక్కయింటి కుర్రాణ్ణి పిలిచింది.

"ఏం కావాలి పెద్దమ్మా?" అన్నాడు రామకృష్ణ.

"కుర్రాణ్ణి బజారుకు పంపిద్దామని..."

"ఏం కావాలో నాతో చెప్పకూడదూ?"

పెద్దమ్మ కాసేపు తటపటాయించి "కాఫీ పొడి అయిపోయింది బాబూ!" అంది.

"ఆ మాత్రానికి ప్రక్కయింటి కుర్రాడెందుకు! క్షణంలో వస్తాను" అంటూ రామకృష్ణ చరచరా బజారువేపు వెళ్ళిపోయాడు.

అతడు తిరిగి వచ్చేసరికి పెద్దమ్మ సుమిత్రను మాటల్లోకి దింపగలిగింది.

"అదేమిటి నాయనా! మరీ ఇలా తయారౌతావని నేనేనాడూ అనుకోలేదే! బొత్తిగా మనసిచ్చి మాట్లాడక పోతే అమ్మాయి దిగులుపడదూ! తీరా యిక్కడికి వచ్చాకా ఎక్కడికి వెళ్తున్నది తెలియదట్నే అమ్మాయికి!"

"ఇది మరీ బాగుంది పెద్దమ్మా! సుజాతకెలాగూ అత్తగారు లేకపోయారు. కోడరికం బాగా కాస్తా చవిచూద్దామని యిక్కడికి పిలుచుకొస్తే మీరత్తాకోడళ్ళు ఒకటై పోయారన్నమాట!" రామకృష్ణ బిగ్గరగా నవ్వేశాడు. అతనితోబాటు సుమిత్ర, పెద్దమ్మకూడా నవ్వేశారు.

మధ్యాహ్నం భోజనానికి సుబ్బరామయ్యగారు యింటికివచ్చారు. రామకృష్ణను చూడగానే ఆయనకు ప్రాణం లేచి వచ్చినట్టయింది. భోజనానంతరం ఆఫీసుకు సెలవు చీటీ వ్రాసిపంపి రామకృష్ణ దగ్గర పూర్వ స్మృతులు నెమరు వేసుకుంటూ కూర్చున్నారు. సుమిత్రకూడా సాయం చేయడంవల్ల పెద్దమ్మ సాయంత్రం ఆరు గంటలకల్లా వంట ముగించింది. అందరూ కలిసి దేవాలయానికి వెళ్ళారు. ఆరోజు శుక్రవారం.. బంగారు చీరలో జ్ఞానప్రసూనాంబిక ముసిముసి నవ్వులు నవ్వుతోంది. గుడినుంచీ వెలుపలికి వచ్చేసరికి చల్లగా వెన్నెలకూడా వచ్చింది. పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ నలుగురూ స్వర్ణముఖి యిసుక తిన్నెల పైన కూర్చున్నారు. వెన్నెల కొండకోనలమీద, గోపుర కలశాలమీద, ఏటిలో నీటి పాయలమీద తళతళా మెరిసిపోతోంది.

"ఎలా వుందమ్మా మావూరు" అన్నారు సుబ్బరామయ్యగారు సుమిత్ర కేసి చూస్తూ.

"బాగుందండీ! చాలా బాగుంది!" అంది సుమిత్ర.







కొత్త... ఆహ్లాదకరమైన... రుచికరమైన...

## వెరైటీ కస్టర్డ్ పౌడర్లు

బ్రౌన్ అండ్ పాల్సన్ వారివి

ఆరు రుచులు మరియు రంగులు — అన్నీ ఒక్క ప్యాకెట్‌లోనే! నిమిషంలో తయారగును. పుడ్డింగులు, మిఠాయిలతో మీగడవంటి–మెత్తని బ్రౌన్ అండ్ పాల్సన్ వెరైటీ కస్టర్డ్‌ను మీరు వడ్డించవచ్చును. అన్ని విధములైన, తాజావగు డబ్బీలలోగల పండ్లు, ఆహ్లాదకరం కూడాను.

**ఉచితంగా** లభించే ఉత్సాహకరమైన కొత్త వంటకాల పుస్తకము కోసం, ఈ కూపన్ పూరించి పంపండి. ఇది ఇంగ్లీషు, హిందీ, గుజరాతీ, మలయాళం, తమిళం, తెలుగు లేక బెంగాలీ భాషలలో నున్నది (అక్కర్లేని భాషలను కొట్టివేయండి).




తపాలా ఖర్చుల నిమిత్తం 15 న.పై. తపాలా బిళ్లలు ఇందుతో పంపుచున్నాను.
శ్రీ./శ్రీమతి./కుమారి ..........
..........
చిరునామా ..........
..........
డిపార్టుమెంట్ APW-24
కార్న్ ప్రోడక్ట్స్ కొ.
(ఇండియా) ప్రైవేట్ లి.,
పోస్టు బాక్స్ నం. 994, బొంబాయి-1

ఆరెంజ్ . బనానా
స్ట్రాబెర్రి . లెమన్
రాస్‌బెర్రి . వనిల్లా

కార్న్ ప్రోడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారతదేశమునకు ఏజెంట్లు: ప్యారీ అండ్ కంపెనీ, లిమిటెడ్.

# మాతృ సప్తకం

"బాగుందని మువ్వురికే క్యాంపు చేయాలని చూస్తున్నా వల్లేవుంది. అది జరగదు. రేపు తెల్లవారే ప్రయాణం" అన్నాడు రామకృష్ణ.

"అదేమిటయ్యా! ఏం తొందరొచ్చి? నాలుగురోజులుండి పోకూడదూ! సెలవులింకా వున్నాయిగా..." అన్నారు సుబ్బరామయ్యగారు.

"సెలవులున్నా యనుకోండి! కాని యింకా చాలాచోట్లకు వెళ్ళాలి. వెంకటగిరిలో పరంధామయ్యగారున్నారు. గూడూరులో శేషాచలంగారిని చూడాలి. అలాగే నెల్లూరికి వెళ్ళాలి..." అన్నాడు రామకృష్ణ.

మరునాటి వుదయం ప్రయాణానికి ముందుగా రామకృష్ణ సూట్‌కేసు తెరిచి ఒక చీరా, రవికా తీసి, వాటిని పెద్దమ్మ చేతికిచ్చి సాష్టాంగపడి నమస్కరించాడు.

భర్తను అనుకరించడం తప్ప మరేం చేయాలో తోచలేదు సుమిత్రకు!

"ఇవన్నీ ఎందుకు నాయనా! నువ్వు మమ్మల్ని మరచిపోలేదు. అంతే చాలు!" అంది చెమరించిన కళ్ళను చీర చెంగుతో తుడుచుకుంటూ పెద్దమ్మ.

"ఇది మిమ్మల్ని మరచిపోకుండా వుండటానికే పెద్దమ్మా! మరొకందుకు కాదు. దగ్గర్లోనే వున్నాం కనుక అప్పుడప్పుడూ వస్తుంటాము. ఇప్పటికి సెలవిప్పించండి..." అన్నాడు రామకృష్ణ.

సుబ్బరామయ్యగారు స్టేషనుకువెళ్ళి దంపతుల్ని రైలెక్కించారు.

వెంకటగిరిలో పరంధామయ్యగారు బహుకుటుంబీకులు. ఆయనభార్య పార్వతమ్మ రామకృష్ణకు పిన్నివరుస. కుటుంబం పెద్దదైనా పొలాలపైన మంచి ఆదాయం వస్తుంది. పెద్దమేడ, కంచెకట్ట, గొడ్డూ గోదా మొదలైన వాంఛలన్నీ వున్నాయి. రామకృష్ణ ఎంత పట్టుబట్టినా పార్వతమ్మ పిన్ని దగ్గర సాగింది కాదు. "కొత్త పెళ్ళికొడుకువి! కొత్తపెళ్ళాన్ని తీసుకొచ్చావు. నాలుగురోజులుండి పోకపోతే అదేం మర్యాద! ఊహూ, ససేమిరా వీల్లేదు" అంటూ ఆమె గగ్గి చేసింది. ఆయింట్లో ఆమెది సుగ్రీవాజ్ఞ! రామకృష్ణ నాలుగైదు రోజులు వెంకటగిరిలో వుండిపోయాడు.

మళ్ళీ అక్కడినుంచీ బయల్దేరినప్పుడు కూడా ఆయింటి యిల్లాలిని సత్కరించడానికి మరచిపోలేదు. పార్వతమ్మకు చీరలకు కొదవలేదు. అయినా ఆమె ఈ చిన్ని కానుకను స్వీకరిస్తూ మురిసిపోయింది. జన్మతహా కొత్తా ఆపేక్షాస్వభావమేమో, ఆమె సుమి

త్రను దగ్గరికి తీసుకుని "చిట్టితల్లీ! రామకృష్ణ చాలామంచివాడు. అంత మంచివాడు కనుకనే నీలాంటి ఇల్లాలు దొరికింది. వీలైతే ఈ సంవత్సరం వేసవి సెలవుల్లో తప్పకుండా రావాలి. అప్పటికి మీరు ఇద్దరుగా వస్తే ఒప్పుకోను. మనుమణ్ణి మరచిపోకండి..." అని దీవించింది.

పదిపదిహేను రోజుల తర్వాత దంపతులు తిరుగు ప్రయాణం చేస్తున్నారు. రాత్రివేళ. మాట్లాడినంతసేపూ మాట్లాడి ప్రయాణికులు నిద్రమత్తులో జోగుతున్నారు. వాళ్ళ మాటలు వాటితో కలిసి చిలవచ్చిన రైలు చక్రాల చప్పుడు—ఈ శబ్ద సమ్మేళనాన్ని జోలపాట క్రింద స్వీకరించి సుమిత్ర కాసేపు కునుకు దీసింది. హఠాత్తుగా ఆమె మేలుకునేసరికి రైలు పంటపొలాలమధ్య పరుగెడుతోంది. రామకృష్ణ కిటికీలోనుంచి నిశాసౌందర్యాన్ని అవలోకిస్తున్నాడు.

"ఇంకా రెండుచీరలు మిగిలిపోయాయి గదండీ!" అంది సుమిత్ర సంభాషణకు ఉపక్రమిస్తూ.

"అవును సుమిత్రా! మానవుడికి మంచి ఊహ కలిగితేమాత్రం చాలదు. ఆ ఊహ సఫలం కావడానికి అవసరమైన అనుకూల పరిస్థితులుగూడా చేయిదాటిపోకుండా వుండాలి."

సుమిత్రకర్థంకావడంలేదు.

"అవును సుమిత్రా! మనం అయిదు చోట్లకు వెళ్ళాము. మిగిలిన రెండుచోట్లకూ వెళ్ళలేకపోయాము. శేషమ్మక్క బొంబాయిలో వుందట. అక్కడ ఆమెకుమారుడు ఉద్యోగంలో వున్నాడు. అప్పటికి అదికొంత సానయం. మా రాజేశ్వరివదిన రాష్ట్రాన్నే కాక లోకాన్నే విడిచిపెట్టిందని మొన్ననే తెలిసింది..."

ఒకక్షణం ఆగి మళ్ళీ ప్రారంభించాడు రామకృష్ణ. "సహనానికి పర్యాయపదమేమిటని నువ్వడుగుతావనుకో సుమిత్రా, నేను రాజేశ్వరివదిన అని చెబుతాను. ఇంటినిండా బిడ్డలు. తన సిగరెట్లపద్దుకు, టిఫీనుఖర్చులకూ పోనూ మిగిలినజీతాన్ని తెచ్చి భర్త ఆమె దోసిట్లో పారేసేవాడు. ఆడబ్బును చేతబట్టుకుని రాజేశ్వరివదిన ఎంత గుంభనగా సాగించేది సంసారం! స్వయంగా తనే బజారుకు వెళ్ళి బియ్యం తెచ్చుకునేది. కట్టెలు తెచ్చుకునేది. బిడ్డలకు జబ్బుచేస్తే, తనే హాస్పిటలుకు వెళ్ళేదిగూడా. ఆమె కష్టాలన్నీ కనికళ్ళతో చూసి గూడా నేను ప్రతి ఆదివారమూ ఆమెకు అతిథిగా దాపురించేవాణ్ణి. తను తినకుండా మిగిలించినఅన్నాన్ని నాకు పెట్టి ఆమె పస్తుండిన రోజులెన్నో నేను చెప్పలేను... తెల్లబోయి చూస్తున్నావేం సుమిత్రా! తెలియడంలేదూ, యిదంతా ఒక వారాలబ్బాయి స్వీయచరిత్ర..."

"ఏమిటి?" విస్మయంతో ప్రశ్నించింది సుమిత్ర.




"ఆనాడే స్వర్గం సైతం లెక్కచేయక ఈ పదవిని ఇచ్చివేసిన..."

"నిజం! చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారు. పంతులుగారి యింట్లో వుండి ఆయన చెప్పిన పనిచేస్తూ అయిదో తరగతి వరకూ చదువుకున్నాను. జీవకారుణ్య సంఘంలో ఉచిత భోజన సౌఖర్యాలున్నాయని చెప్పి పట్టణానికి పంపారు పంతులుగారు. అక్కడికి వెళ్ళి వాకబుచేసే సరికి అలాంటి సంఘంలేదని తెలిసింది. హెడ్మాస్టరుగారిని చూచాను. కావలిస్తే నీకు లేకుండా చూస్తాను వారాలు ఏర్పాటు చేసుకోమన్నారాయన. శ్రీకంఠంగారు అప్పుడు హైస్కూల్లో లెక్కలమేష్టారు. అర్థిక ఇక్కట్లైనా ఆయన ఉదారులు. ఇంటికి తీసుకెళ్ళారు. ఆయన భార్య వారంలో ఒక్కరోజు భోజనం పెట్టడానికి సమ్మతించింది. శ్రీకంఠం మేష్టరుగారే నన్ను పరంధామయ్యగారింటికి తీసుకెళ్ళారు. పరంధామయ్యగారక్కడ తాశిల్దారుగా వుండేవారు. ఇటు మేష్టరుగారు అటు తాశిల్దారుగారు నాపట్ల శ్రద్ధవహించడం వల్ల ఏడురోజుల భోజనపు ఏర్పాట్లు కుదరాయి. ఒకరోజు సుబ్బరామయ్యగారిల్లు. ఆయన మునిసిపాలిటీలో వుద్యోగి. మరోరోజు శేషాచలంగారిల్లు. ఆయన డిస్ట్రిక్టు కోర్టులో ప్లీడరు. ఆరేళ్ళ హైస్కూలుచదువూ యిలా జరిగిపోయింది. డబ్బులేని వాడికి ఉన్నతవిద్య అందనిమ్రానిపండే! కానీ దిక్కులేని వాడికి 'బాబూ! నువ్వు తిన్నావా. లేదా' అనగలిగేపాటి ఆత్మీయత అంతకన్నా గగనకుసుమం. పెద్దమ్మ, పార్వతమ్మ, రాజేశ్వరి వీళ్ళందరూ ఆలోటును కొంతవరకూ భర్తీ చేయగలిగారు. వాళ్ళు నాకు జీవిత పథంలో ఒకచోట తారసిల్లారు. నేనొక మనిషిగా తయారు కావడానికి తోడ్పడ్డారు. వాళ్ళ ఉపకృతికి ప్రత్యుపకృతి చేయడం నాచేత సాధ్యం కానిపని అని నాకు తెలుసు. కానీ మన చేతిలోని పనిగనుక కృతజ్ఞత కలిగి వుండవచ్చును గదా!"

* * *

కొత్త కాపురం. ఒకరోజు మధ్యాహ్నం కాలేజినుంచి యింటికి వచ్చాడు రామకృష్ణ

"ఏమండీ! మీరు చెప్పకుండా నేనొక పనిచేశాను" అంది సుమిత్ర.

"మంచి పనేగదా! ఐతే సంతోషమే" అన్నాడు రామకృష్ణ.

"అదేంపని అని అడిగితే ముత్యాలు రాలిపోతాయటండీ?"

"అభ్యంతరం లేకపోతే చెప్పమరి!"

"ఆరోజు మా యింటికొచ్చిన కుర్రాడు, జ్ఞాపకముంది కదూ—వాడీరోజు వీధిలో కనిపించాడు..."

"..............."

"పిలిచి ఎక్కడ భోజనం చేస్తున్నావబ్బాయ్? అని అడిగాను. 'ఇంకా ఎక్కడా కుదరలేదండీ! వాళ్ళూ వీళ్ళూ సహాయం చేస్తామని చెబుతున్నారు' అన్నాడు."

"అందుకు నువ్వేమన్నావు?"

"ఆ ఏర్పాటేదో కుదిరేదాకా మన యింటికి రమ్మన్నాను"

రామకృష్ణ భార్యను దగ్గరకు తీసుకుంటూ "నువ్వు జగన్నాథంగారి అమ్మాయివే సుమిత్రా! కానీ రామకృష్ణ భార్యవని గూడా ఋజువు చేసుకోగలిగావు" అన్నాడు.

★